విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

స్పందన అర్జీలకు పరిష్కారం చూపకుంటే కఠిన చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్పందనలో వచ్చే అర్జీలకు సరైన పరిష్కారం చూపకుండా మూసివేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా విజ్ఞప్తుల దినం స్పందన కార్యక్రమంను నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను మొక్కుబడిగా కాకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కార మార్గం చూపాలన్నారు. ఆయా దరఖాస్తులు మరలా మరలా పునరావృతం కాకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులు తిరిగి రీఓపెన్ అవుతున్నాయంటే అర్జీదారులకు సరైన పరిష్కారం చూపలేదని అర్థమన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించిన పిదప క్షేత్రస్థాయిలో దరఖాస్తు దారునితో తీసిన ఫొటోలను స్పందన పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు సంబంధించిన అర్జీలను నిశితంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, డిఆర్డిఎ, మెప్మా, హౌసింగ్, పీడీలు సాంబశివరెడ్డి, రవీంద్ర, నాగరాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి దా పెంచలయ్య, సర్వశిక్ష ఎ పి సి ఉషారాణి, డి.ఎస్.ఒ వెంకటేశ్వర్లు, డిపిఓ ధనలక్ష్మి, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఇ లు వెంకటసుబ్బయ్య, కృష్ణమోహన్, రంగ వరప్రసాద్, సర్వే లాండ్ రికార్డ్స్ ఎ డి హనుమాన్ ప్రసాద్, తెలుగు గంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధాకర్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అక్షర చైతన్యంను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అక్షర చైతన్యం-2 కార్యక్రమాన్ని నిరక్షరాస్యులందరూ సద్వినియోగం చేసుకొని అక్షరజ్ఞానం పొందాలని, ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర కార్తీక మాసంలో ఒక మొక్కను నాటి సంరక్షించాలని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి పిలుపు నిచ్చారు. సోమవారం సాయంత్రం ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామ కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి, అక్షర చైతన్యం ఫేస్-2 అభ్యాసకులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా అక్ష చైతన్యం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు చెప్పారు. గత ఏడాది నిర్వహించిన అక్షర చైతన్యం-1 కార్యక్రమం జిల్లాలో సత్ఫలితాలను ఇచ్చిందని, దీంతో జిల్లా అక్షరాస్యత శాతం 69 శాతం నుంచి 84 శాతానికి పెరిగిందన్నారు. ఇంకా మిగిలి ఉన్న వారు కూడా కనీస అక్షర పరిజ్ఞానం కలిగి ఉండాలనే లక్ష్యంతో ఈ అక్షర చైతన్యం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఆగస్టు 15న మొదలైన ఈ కార్యక్రమం జనవరి 26 వరకు కొనసాగుతుందన్నారు. అభ్యాసకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అక్షరాస్యులుగా మారాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఆమె స్థానిక సచివాలయంలో మొక్కలు నాటి ఆకాశ దీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ లక్ష్మీ ప్రసన్న, డి ఎల్ డి ఏ చైర్మన్ విజయ కుమార్, ఇందుకూరుపేట ఎంపీడీవో కల్పన, సర్పంచ్ జయమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెల్లరాయి తరలింపునకు రంగం సిద్ధం
రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: లక్షలాది రూపాయల విలువైన తెల్లరాయి (తెల్ల బంగారం) ను కొందరు అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా దొంగ చాటుగా తవ్వుకొని లక్షలు ఆర్జిస్తున్నారు. ఏఎస్ పేట మండలం చౌట భీమవరం గ్రామంలో గత రెండు రోజులుగా ఉత్తరకాలు వకు దక్షిణం వైపున ఉన్న ప్రభుత్వ భూముల్లో గుట్టు చప్పుడు కాకుండా జెసిబి లతో తెల్లరాయి తవ్వుతున్నారు. టన్నుల కొలది రాయి గుట్టలుగా పోసి ఉండడంతో గమనించిన గ్రామస్తులు కొందరు రెవెన్యూ పోలీస్ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. దాంతో స్పందించిన అధికారులు అక్రమంగా తవ్వుతున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలిస్తున్నారు. అక్రమంగా తెల్ల రాయి తవ్వుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వేపల్లి నియోజక వర్గంలోని మనుబోలు మండలం, మనుబోలు గ్రామ పరిధిలోని సంగ మేశ్వర ఎస్.టి కాలనీలో సోమవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పాల్గొన్నారు. మంగళహారతులు, మేళతాళాలతో మంత్రికి అపూర్వ స్వాగతం పలికిన మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు.

తప్పి పోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు పట్టణానికి చెందిన రేవంత్ అనే బాలుడు ఆదివారం ఇంట్లో చెప్పకుండా వెళ్లడంతో, తల్లి దండ్రులు కోవూరు పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. కోవూరు సీఐ రామకృష్ణ రెడ్డి పర్యవేక్షణ లో పోలీస్ టీమ్ ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. అదే రోజు రాత్రి, ఎంజీ మాల్ వద్ద బాలుడు ఉండగా, తీసుకొచ్చి తల్లిదండ్రులకు సీఐ రామకృష్ణ రెడ్డి ఎస్ఐ వెంకటేశ్వర రావు సమక్షంలో అప్ప గించారు. దీనిపై, బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో అక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదులో అధికార పార్టీ అక్రమాల పరంపర కొనసాగు తున్నాయి. ఏడో తేదీ సాయంత్రం ఐదు గంటలకు నమోదుకు సమయం ముగిసినప్పటికీ ఆరు గంటల ప్రాంతంలో నెల్లూరు అర్బన్ ఎమ్మార్వో కార్యాలయానికి వందల సంఖ్యలో అప్లికేషన్ల కట్టలను తీసుకువచ్చారు. ఈ సమాచారం అందడంతో శాసన మండలి ఉపాధ్యాయ అభ్యర్థి పి.బాబు రెడ్డి, ప్రజా సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ యం. మోహన్ రావు, సిఐటియు నాయకులు కత్తి శ్రీనివాసులు, పి. సూర్యనారాయణ ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.వి.రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీవిచలపతి శర్మ, వివి శేషులు,అసోసియేట్ అధ్యక్షులు ఎం సి అచ్చయ్య , యుటిఎఫ్ నాయకులు సురేంద్ర తదితర ప్రజా సంఘాల నాయ కులు అక్కడికి చేరుకున్నారు .ఓటర్ల నమోదులో అక్రమాలను అరికట్టాలని ప్రతి అప్లికేషన్‌ను వెరిఫై చేయాలని డిమాండ్ చేశారు.

నేడే వేగురులో ఎమ్మెల్యే ప్రసన్న పర్యటన

విశాలాంధ్ర-కోవూరు: మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మంగళవారం వేగూరు గ్రామం లో ఉదయం 7గంటలకు పర్యటించనున్నట్లు డిఏబి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జరుగు గడప గడప, ప్రభుత్వం కార్యక్రమంకు అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్, వైసీపీ నాయకులు తప్పక హాజరు కావాలని దొడ్డం రెడ్డి అన్నారు.

బ్రహ్మానందంకు మద్దతు ప్రకటించిన కేంద్ర మంత్రి

విశాలాంధ్ర - కావలి : తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థి, కావలి బీజేపీ పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం గెలుపునకు కేంద్ర సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మద్దతు ప్రకటించారు. సోమవారం నెల్లూరు టౌన్ హాల్ నందు జరిగిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థి కుట్టుబోయిన బ్రహ్మానందం గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చేపల వివాదంపై న్యాయం చేయండి..

విశాలాంధ్ర- రాపూరు: మండల కేంద్రమైన రాపూరు పెద్ద చెరు వు లో గత కోరుతోంది రోజులు నుండి చేపలు పట్టే విషయంలో తలెత్తిన వివాదం కింది స్థాయి అధికారులు పరిష్కరిం చకుంటే తాము కలెక్టర్, జిల్లా జాయింట్ డైరెక్టర్ మత్స్య శాఖ అధికారులను కలసి తమ గోడు వినిపిస్తామని రాపూరు పెద్ద చెరువు చేపల సొసైటీ గిరి జనులు సోమవారం ఎఫ్ బి ఓ సురేష్ కు తెలిపారు. గత 15 రోజుల నుంచి చెరువు లో చేపల మధ్య దళారి టన్ను లకొద్దీ పట్టుకోవడంతో సొసైటీ సభ్యులకు అందులో ఏమి ఇ వ్వకుండా చేస్తుండడంతో వివాదం చెలరేగి చేపల వేటను సొసై టీ సభ్యులు అడ్డుకున్నారు. పలుమార్లు మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సోమవా రం రాపూరు లోని పాత ఆర్ అండ్ బి బంగ్లా వద్ద సొసైటీ సభ్యులు సమావేశం కావడం తో మత్స్యశాఖ అధికారి సురేష్ అక్కడికి చేరుకొని సభ్యు లతో చర్చించడం జరిగింది. అ యితే సభ్యులు చెప్పిన విష యాలు విని తాను జిల్లా జా యింట్ డైరెక్టర్ వారికి విన్నవిస్తా నని చెప్పడంతో సభ్యులు ఆగ్ర హం వ్యక్తం చేయడం జరిగింది. సోమవారం రోజు సమస్య పరి ష్కరిస్తామని చెప్పి ఈరోజుమళ్లీ రెండు రోజులు టైం కావాలని అనడం ఏమిటని సభ్యులు ప్రశ్నించారు. బుధవారం లోపల తమకు న్యాయం చేయకుంటే గిరిజనులందరూ కలెక్టర్‌కి, మత్స్యశాఖ అధికారుల పై ఫిర్యాదు చేస్తామని మత్స్య శాఖ అధికారికి లిఖిత పూర్వకంగా అర్జీ సమర్పించారు.

జాతీయ స్థాయి విద్యార్థినుల ఎన్‌సిసి ట్రెక్కింగ్‌లో ప్రకాశం కళ్యాణి

విశాలాంధ్ర-కందుకూరు: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్సిసి విద్యార్థిని పాలకొండ కళ్యాణి అపూ ర్వ అవకాశాన్ని దక్కించు కుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రశంస పత్రాన్ని కూడా పొందడం తమ కాలేజీకి గర్వ కారణంగా ఉందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు లోని నీలగిరి కొండల ఆలిండి యా బాలికల ట్రెక్కింగ్ కు దేశ వ్యాప్తంగా జరిగిన ఎంపికల్లో 299 మంది ఎంపిక కా, ఏపీ నుండి 56 మంది అమ్మాయిలు ఎంపికయ్యారు. ఇందులో గుంటూ రు గ్రూప్ నుండి 12 మంది ప్రకాశం గ్రూపు నుండి ఒక్కరు ఎంపిక కాగా అందులో తమ ఇంజనీరింగ్ విద్యార్థిని దక్కించుకోవడం ప్రకాశం ఎన్ సిసి ఆఫీసర్ హిమామ్, అకడమిక్స్ ఇన్ చార్జి ఎస్. ఎం. మీరావలి కృషికి తార్కాణంగా రామయ్య వారిని అభినం దించారు. గత ఏడాది తమ ఎన్ సిసి గ్రూప్ 52 మంది కాగా వారి శిక్షణా స్ఫూర్తితో ఈ ఏడాది మరో 54 మంది వారికి జత కావడం వల్ల 100కు పైగా కాడేట్స్ అయ్యారన్నారు.

కళ్యాణి హర్షం

తాను జాతీయస్థాయి శిక్షణకు ఎంపిక కావడం వెనుక కరస్పాండెంట్ రామయ్యగారు,మీరావలి ప్రోత్సాహం చెప్పలేనిదని ట్రెక్కింగ్ విజేత పి కళ్యాణి కృతజ్ఞతలు తెలిపారు. ఊటీ లోనే ప్రఖ్యాత పార్కు సిమ్స్ సందర్శన, బొగ్గుతో నడిచే రైలు ప్రయాణం,మద్రాస్ రేంజీ మెంట్ మ్యూజియం, టి ఎస్టేట్స్(ఊటీ) సందర్శనాలు విద్యార్థినులంతా అనుభూతి పొందారని కళ్యాణి పేర్కొన్నారు. తమ వసతి ప్రాంతం సముద్ర మట్టానికి 7400 అడుగులు ఎత్తులో ఉందని తెలుసుకొని ఆశ్చర్యపోయామన్నారు.

కల్నల్ కమాండర్ ప్రోత్సాహం

వింగ్ కమాండర్ కల్నల్ రాకేష్ శర్మ ప్రసంగం ఎంతో ఉత్తేజాన్ని కలిగించిందని, ఎన్ సిసి పట్ల విద్యార్థినులంతా మరింత ప్రోత్సాహం తో ఇతర శిక్షణలకు సంసిద్ధులు కావడం ముదావహమని కళ్యాణి వెల్లడించారు.

వైసీపీ ప్రభుత్వ పాలనలో యువతకు ఉపాధి కరువు: టీడీపీ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ఆత్మకూరు లోని రాఘవేంద్ర కళ్యాణ మంటపం లో జరిగిన ఆత్మకూరు పట్టణం, రూరల్ మండల టీడీపీ సమావేశంలో ఆ పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి కల్పించగా,నేడు వై సి పి ప్రభుత్వం హయాంలో యువతకు ఉద్యోగాలు లేవని, ఉపాధి లేదు. పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించడం ద్వారా నిరుద్యోగులను మోసం చేసిన వై సీ పి ప్రభుత్వం కు బుద్ధి చెప్పాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి మూడున్నర సంవత్సరాల పాలనలో పారిశ్రామిక వేత్తలను బెదిరించడంతో పారిశ్రామిక వేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లారు.దానితో రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయి. తెలుగుదేశం ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని,రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల నలభై వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,నేను అధికారం లోకి వచ్చిన వెంటనే వాటిని భర్తీ చేయడంతో పాటు ఎప్పటికప్పుడు ఏర్పడిన ఖాళీలు భర్తీ చేయడం కోసం ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ కేలండర్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పారు . అధికారం లోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీ నిర్వహించి ఉపా ధ్యా య పోస్టులు భర్తీ చేస్తానని పాద యాత్రలో చెప్పా రు. అధి కారం లో కి వచ్చి మూడున్నర సంవత్సరాల కాలం గడిచినా, జగన్ మోహన్ రెడ్డి ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేదన్నారు. వైసిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీచేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించడం ద్వారా ప్రభుత్వంకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశం లో టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉరుందూరు సురేంద్ర బాబు, ఐ టిడిపి కో ఆర్డినేటర్ ఎస్ కే రసూల్, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమ శైలజ రెడ్డి, రూరల్ అధ్యక్షులు సుంకర పెంచల్ చౌదరి ప్రధాన కార్యదర్శి కేత విజయభాస్కర్ రెడ్డి 22వ వార్డు కౌన్సిలర్ మాదాల శ్రీనివాస నాయుడు జిల్లా మహిళా అధికార ప్రతినిధి కొప్పోలు రవణమ్మ మాజీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిడి వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలను ఇబ్బంది పెడితే సహించేది లేదు: ఇంటూరి



విశాలాంధ్ర- వలేటివారిపాలెం: అధికారం చేతిలో ఉంది కదా అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడితే సహించేది లేదని, తాము అధికారంలోకి వస్తే అంతకు రెండింతలు చెల్లిస్తామని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హెచ్చరించారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా లింగసముద్రం మండలం లోని పెంట్రాల పంచాయతీలోని కొత్తపేట, రాళ్లపాడు గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఆయన పర్యటించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాంతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లింగ సముద్రం మండలంలో టీడీపీ నేతలు, కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరించి కేసులు పెట్టడం, పొలం తగాదాలు సృష్టించి దాడులకు పాల్పడటం జరుగు తోందన్నారు. వైసీపీలోకి రావాలంటూ తమ కార్య కర్తలను బెదిరిస్తున్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పనులు కానీయకుండా అడ్డుపడు తున్నారని నాగేశ్వరరావు మండిపడ్డారు. అయినప్పటికీ తమ పార్టీ నేతలు, కార్యకర్తలు ధైర్యంగా వైసిపి నేతల దుర్మార్గాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. తమ పార్టీ కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదని, నిత్యం అందుబాటులో ఉంటూ వైసిపి దురాగతాలను ప్రతిఘటిస్తామని నాగేశ్వరరావు తెలిపారు. లింగసముద్రం మండలంలో ఓ వైసిపి నాయకుడు అక్రమంగా ఇసుక, మట్టి తవ్వుకుంటూ ప్రకృతి సంపదను కొల్లగొ డుతున్నారని అన్నారు. టీడీపీ హయాంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమానంగా అమలు చేసి శభాష్ అనిపించు కున్నామన్నారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షల కోట్ల అప్పులు చేసి జనాలపై చార్జీలు, పనుల భారం మోపి చీచీ అని పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టటం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీకి అండగా నిలిచి కందు కూరు నియోజవర్గంలో విజయం సాధించేలా ఆశీర్వదించాలని నాగేశ్వర రావు కోరారు. దివి శివరాం మాట్లాడుతూ వైసీపీ నేతల బెదిరింపులకి టీడీపీ కార్యకర్తలు, నాయకులు భయపడరని అన్నారు. ఇంత దుర్మార్గమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడ లేదని, ఒక్క ఛాన్స్ అంటూ జగన్ నమ్మి ఓటేస్తే నెత్తిన టోపీ పెట్టాడని శివరాం విమర్శించారు. వైసిపి పాలనపై ప్రజల్లో ఉన్న తీవ్ర అసంతృప్తి తెలుగుదేశం పార్టీ విజయానికి సంకేతం అని అన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని అప్పుడు చంద్రబాబు నాయుడు అమరావతిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు దేశంలోనే ఏపీని నెంబర్ వన్ రాష్ట్రంగా నిలుపుతారన్నారు. ఈ సంద ర్భంగా పలువురు గ్రామస్తులు తమ గ్రామాల్లో అభివృద్ధి జరగటంలేదని నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లినేని రమణయ్య, స్థానిక నాయకులు మద్దెల రామారావు, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతి నాయుడు, బోడి సురేష్, కిలారి కొండయ్య, ముసలయ్య, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, నాయకులు అడపా నరసయ్య, జంపాల కిష్టయ్య, కిలారి వెంకటేశ్వర్లు , మాధవరావు, ఉన్నం వీరాస్వా మి, ముప్పరాజు లక్ష్మీనరసింహం, బొల్లినేని నాగేశ్వర రావు, మోతుకూరి పర్వతాలు, సోంపల్లి మనోహర్, పొంకం బ్రహ్మయ్య, ఎండేటి ప్రసాద్, నీలం బ్రహ్మారెడ్డి, గాలంకి ప్రసాద్, పొలిమేర నాగిరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల సుబ్బారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి నింపాలి

విశాలాంధ్ర-కందుకూరు: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీ పడాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఏపీఎస్జీఎఫ్) కందుకూరు నియోజక వర్గ స్థాయి ఆటల పోటీలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులతో చక్కగా ఆడించాలని వ్యాయా మోపా ధ్యాయులకు సూచించారు. గెలు పోటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. సబ్ కలెక్టర్ శోభికా మాట్లాడుతూ ఎంతో ఉత్సాహంగా ఆటలు ఆడేందుకు వచ్చిన విద్యార్థులను చూస్తుంటే నాకు ఆడాలని ఉందన్నారు. కానీ ఈ పరిస్థితుల్లో మేను కేవం వ్యాయామం చేయడం తప్పా ఆటలు ఆడే స్థితి లేదన్నారు. విద్యతోపాటు. ఆటలు కూడా ముఖ్యమని ఆటల ద్వారా శారీరక ధారుఢ్యం పెంపొందు తుంద న్నారు. విద్యార్థులకు ఏ అవసరమైన మీ ఉపాధ్యాయులు, హెచ్ఎంలకు సమాచారం ఇవ్వాలన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు మేము న్నామన్నారు. ముందుగా జాతీయ జెండాను సబ్ కలెక్టర్ ఆవిష్కరించగా క్రీడా పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. క్రీడావందనాన్నీ స్వీకరించి క్రీడా జ్యోతిని సబ్ కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం క్రీడా ప్రాంగణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ట్రాక్లో వాకింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఎస్ఎఫ్ చైర్మన్, హెచ్ఎం ద్వారాకారాణి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ వెంకటేశ్వర నాయక్, హెచ్ఎంలో డి.అనూరాధ, మాల్యాద్రి, వ్యాయామోపాధ్యాయుల సంఘం కార్యదర్శి కె. ఐజాక్, సుబ్రమణ్యం, పీడీలు రాజ్యలక్ష్మి, ఆదిలక్ష్మీ, పాల్గొన్నారు.

అక్షర చైతన్యంపై శిక్షణ

విశాలాంధ్ర- జలదం కి: జలదంకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ బాబు, అక్షర చైతన్యం ఇన్చార్జ్ ఎస్ కె బాదుల్లా అక్షర చైతన్యం కార్యక్రమం పై మండల వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, మహిళా పోలీసులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తగు సూచనలు ఇచ్చారు.

బసిరెడ్డిపాలెం హైస్కూల్ లో ఆరోగ్య అవగాహన

విశాలాంధ్ర - గుడ్లూరు: మండలంలోని బసిరెడ్డిపాలెం హైస్కూల్ లో స్థానిక మెడికల్ ఆఫీసర్ మారుతీరావు ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మారుతీరావు మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ మార్పులు వస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రోటీన్లు, విటమిన్లు, న్యూట్రియన్లు, తగు మోతాదులో ఉండునట్లు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. టీవీలు, సెల్ ఫోన్లకు బానిసలు కారాదని, కష్టపడి చదువుకోవాలని ఆయన సూచించారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని , అత్యుత్తమ భవిష్యత్ కోసం, ప్లానికలు వేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.సలీమ్ బాషా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్మి కంపోస్ట్ కేంద్రానికి మరమ్మతు చేయండి

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్మి కంపోటు కేంద్రానికి వెంటనే మరమ్మతు చేయాలని స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రైవేట్ సోమవారం ఆదే శించారు. ఉపాధి హామీ కింద వర్మి కంపోస్టు కేంద్రాన్ని మరమ్మతు చేసేందుకు అంచనాలు తయారు చేసి జిల్లా అధికా రులకు పంపించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కార్యదర్శి కి షెడ్డు పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని ఆదేశించారు. త్వరలో వర్మి కంపోటు షెడ్డులో సేంద్రియ ఎరువులు తయారీకి చర్య తీసుకోవాలన్నారు. చెత్త నుండి సంపదను తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి మల్లికార్జున్ కార్యదర్శి ఆర్ నరసయ్య మండల కోఆర్డినేటర్ షేక్ గాజుల ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన తప్పని సరి

విశాలాంధ్ర- కోవూరు: ఆరోగ్యం పట్ల అవగాహన తప్పని సరి అని జలజీవన్ మిషన్ టీమ్ అధికారి గాలి సుహాసిని సూచనలు ఇచ్చారు. సోమవారం గౌతమ్ నగర్ లో పలు శాఖ అధికారులు పరి శుభ్రత, పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. చేతులు శుభ్రంగా కడుక్కొనే విధానం, ప్రతి ఇంటి వద్ద తాగు నీటి కొళాయిలు, తల్లిదండ్రులకు కూడా, ఆరోగ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఇఓఆర్డీ నాగరాజు సర్పంచ్ సునీల్ సచివాలయం సిబ్బంది, షబ్బీర్ ఏఎన్ఎం, ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి

విశాలాంధ్ర -కందుకూరు: అనుమతి లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని టిడిపి కందుకూరు ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ శోభికకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం పడమర వైపు ,దక్షిణ వైపు అనుమతులు లేకుండా రూములు నిర్మిస్తున్నారని ఆయన సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళినట్లు వివరించారు. వైసీపీకి చెందిన నాయకులు బిఎస్ఎన్ఎల్ స్టాప్ కార్యాలయంను లీజ్ అగ్రిమెంట్ ద్వారా పొందినట్లు గుర్తు చేశారు. కానీ లీజు అగ్రిమెంట్ లో ఎక్కడ కూడా రూములు నిర్మించుకోవచ్చు అనే నిబంధన లేదని వివరించారు. అంతేకాకుండా మున్సిపల్ యాక్ట్ ను విస్మరించి రూములు నిర్మిస్తున్నారని వాటి పై చర్యలు తీసుకోవాలని కందుకూరు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. రద్దీగా ఉండే పోస్ట్ ఆఫీస్ సెంటర్లో పార్కింగ్ స్థలం లేకుండా షాపింగ్ రూములో నిర్మించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందని వివరించారు. భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్య తలెత్తే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్మాణం జరుగుతున్న స్థలాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వడ్లమూరు సురేష్ , గుర్రం మాల్యాద్రి , దామా మల్లేశ్వరావు, జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, మున్నా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వేదగిరిలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండలో వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంకు సోమవారం సాయంత్రం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి గారు విచ్చేశారు. మొదటగా శ్రీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆలయ చైర్మన్ శ్రీ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి గారు పూలమాల వేసి స్వాగతం పలుకగా ,వేద పండితులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనము చేసి తీర్థ ప్రసాదంలు స్వామి వారి చిత్ర పటం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం ప్రసాద్ క్రింద దేవస్థానం అభివృద్ధికి 55 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ పథకం ద్వారా మరింత అభివృద్ధి చేయాలని భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ స్రవంతి పాల్గొన్నారు.

దేవాలయం పున: నిర్మాణంకు విరాళం అందజేత

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంకమ్మ తల్లి దేవాలయం పునర్మాణంకు భక్తులు పెద్ద సంఖ్యలో విరాళాలు అందజేస్తున్నారు. సోమవారం కుందా అంజిరెడ్డి కుమారు డు రఘునాథరెడ్డి బంగారు యంత్రం కోసం రూ.5116 యం. వెంకట్రావు సతీమణి సుభాషిని రూ.1116 లు విరాళంగా అందిం చారు. ఈ కార్యక్రమంలో మాదాల మాల్యాద్రి, కోవూరి మాల కొండయ్య ,ఆవుల మాధవరావు, భక్తులు పాల్గొన్నారు.

అక్షర చైతన్యాన్ని విజయవంతం చేయాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర - కావలి : అక్షర చైతన్యం-2 ని విజయవంతం చేయాలని కావలి ఎంపీడీవో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అక్షర చైతన్యం రెండవ దశ కార్యక్రమం పై వెల్ఫేర్ అసిస్టెంట్లకు, మహిళా పోలీస్ కార్యద ర్శుల కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నూటికి నూరు శాతం మీ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్కరు చదువుకొని ఉండాలని, కనీసం వారు పను లు వారు చేసుకునే విధంగా ఉండాలని, వారు బ్యాంకు కి వెళ్ళేటప్పుడు కనీస పరిజ్ఞానం కలిగి ఉండే విధంగా వారందని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ మానసిక పుత్రిక అయిన అక్షర చైతన్యం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వయోజన విద్యాశాఖ సంచాలకులు ఓగు నారాయణ "చదువుకుందాం రా" ఒకటి, రెండు వాచకం లపై శిక్షణ నిర్వహించారు. త్వరలోనే గ్రామ సచివాలయంలో నిరక్షరాస్యులకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరు వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాలేపాటికి భజన కార్యక్రమానికి ఆహ్వానం

విశాలాంధ్ర - కావలి : టీడీపీ నాయకుడు పామం జి గోవిం దు ఆధ్వర్యంలో రూంల్ మండలం పెద్ద చెన్నాయపాలెం గ్రామ కాపులు సోమవారం కావలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని వారి స్వాముల బృందం తో కలిశారు. ఈ నెల 22వ తేదీ చెన్నాయపాలెం గ్రామంలో జరుగనున్న భజన కార్యక్రమానికి ఆయనని ఆహ్వానించారు. సుబ్బానాయుడు సానుకూలంగా స్పందించి తప్పక వస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భజన కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక సహా యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వెంకట్, చెన్నారెడ్డి, గోపి, నెల్లూరు, ఆరాధన, శ్రీను, మేన, గిరి, బాబు, రాజు, మల్లె బాబు, యానాది, ప్రసాదు, మల్లె శ్రీను, రాజకుమార్, రాంబాబు, రాజేష్ పాల్గొన్నారు.

రెండుప్రైవేట్ పార్టీల మధ్యకుదిరిన ఒప్పందంలో ఎలాంటి కుంభకోణం లేదు
- రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి చెందిన వి పి ఆర్ కన్స్ట్రక్షన్స్ కు రేడియంట్ డెవలపర్స్ కు సంబంధించి ఎలాంటి కుంభకోణం లేదు. రెండు ప్రైవేట్ పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం ఇది అని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రేడియంట్ సంస్థ తో తనకు 30 సంవత్సరాల నుంచి వ్యాపార సంబంధాలు ఉన్నాయని, తమ మైనింగ్ కంపెనీకి స్పేర్ పార్ట్ లు వాళ్ళు సరఫరా చేస్తారని రేడియంట్ కు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు చూసేఒప్పందానికి వచ్చామని, ఈ ఒప్పందం తో ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. 2005 నుంచి ఈ వ్యవహారం జరుగుతోందని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్ ద్వారా వచ్చింది, 2019 లో చంద్రబాబు ప్రభుత్వం రేడియంట్ కు అనుకూలం గా జి.ఓ. ఇచ్చిందన్నారు. 2021 లో ప్రైవేట్ ల్యాండ్ అయినందుకు కొనుగోలు చేవామన్నారు. వి.పి.ఆర్.ప్రాజెక్ట్స్ కు రేడియంట్ అమ్మిందని, జాయింట్ వెంచర్ ద్వారా భూమిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎలాంటి కుంభకోణం లేదన్నారు. ప్రభుత్వానికి సంబంధం లేదని, ప్రభుత్వ పరంగా సాయం తీసుకుని వుంటే ఎప్పుడో పని పూర్తి అయ్యేదని ఆయన అన్నారు. వై.సి.పి.లో ఉంటే వ్యాపారం చేయకూడదా? టిడిపి ప్రభుత్వం. జి.ఓ ఇచ్చిందనే విషయాన్ని మరువకూడదన్నారు. సి.ఎం. జగన్ సతీమణి భార్య భారతి కి ఈ వ్యవహారానికి ఈ ఎలాంటి సంబంధం లేదని, సదరు టీడీపీ నాయకులు అనవసరంగా ఆమె పేరును ప్రస్తావించటం సరికాదని వేమిరెడ్డి వారిపై మండిపడ్డారు. ఏరాజకీయ నాయకుడు, పత్రిక లు విమర్శ రాజకీయంగా ఆ రాజ కీయ నాయకుల మీద చేయాలే కానీ వారి కుటుంబ సభ్యుల పై ముఖ్యంగా మహిళల పైన విమర్శ చేయటం సరికాదని వేమిరెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సతీమణి అసలు ఏ రోజు కూడా రాజకీయాల గురించి మాట్లాడరని, అటువంటి ఆమెపై బుజ చల్లటం మాట్లాడటం మంచిది కాదని, ఆమె దేంట్లో జోక్యం చేసుకోదన్నారు. అలాంటి ఆమె పై ఆరోపణలు చేయడం సరికాదని ప్రభాకర్ రెడ్డి టీడీపీ నాయకులను హెచ్చరించారు. తనపై అవాస్తవాలు రాసిన పత్రికల పైన, టీడీపీ నాయకుల పై న్యాయపరంగా చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు.

టిడిపి మండల సమావేశం

విశాలాంధ్ర- సీతారామపురం: వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి టిడిపి బలోపేతానికి పనిచేయాలని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రం లో టిడిపి మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పై పూర్తి వ్యతిరేకత వస్తుందని వైసీపీ చేస్తున్న అరాచకాలను ప్రజల్లో ఎండగడుతున్నందువల్ల టిడిపి కార్యకర్తలు, నాయకులపై దొంగ కేసులను పెడుతూ, పోలీసులను తొత్తులుగా మార్చుకుని అక్రమంగా అడ్డదారుల్లో అరెస్టులు చేసి వైసిపి నాయకులు పైశాచికానందాన్ని పొందుతున్నారని త్వరలోనే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. నియోజక వర్గంలోని వైసీపీలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఉండదని సీతారామపురంలో ఇటీవల మండల సర్వసభ్య సమావేశం సందర్భంగా వైసీపీకి చెందిన బీసీ నాయ కుడు పై అదే పార్టీకి చెందిన వారు దాడికి పాల్పడడం నిదర్శనంగా చూడ వచ్చున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని వైసీపీలో అంతర్గత కుమ్ము లాటలు బహిరంగంగా బయటపడుతున్న నేపథ్యంలో ప్రజల్లోకి మరింతగా వెళ్లి టిడిపి బలోపేతంపై ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. గ్రామస్థాయి నుండి టిడిపికి ప్రత్యేక కేడర్ ఉందని నాయకులు క్యాడర్ ను గుర్తించి పార్టీ బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని అధిక స్థాయిలో సభ్యత్వాలు నమోదు చేసి రాబోయే 2024 ఎన్నికలలో టిడిపి గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైని కుడిలా పని చేయాలన్నారు. నిస్వార్థంగా పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటానని రాబోయే రోజుల్లో వారికే ప్రాధాన్యత ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ప్రజలను నిలువునా వైసిపి ప్రభుత్వం దోచేస్తుందని బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దోపిడిని వివరించాలన్నారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ చెంచాల బాబు యాదవ్ టిడిపి ప్రతిష్టతపై మాట్లా డారు. అనంతరం పలువురు నాయకులు వారిని శాలువాలతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, మాజీ జడ్పిటిసి కలివెల జ్యోతి, సీతారామపురం,పబ్బులేటి పల్లి, పోలంగారి పల్లి సర్పంచులు కొడవటికంటి భాగ్య కుమారి,ఎం. ఆదయ్య,ఎం. వెంకట సుబ్బయ్య, టిడిపి నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి,ఎస్. జాషువా, ఇజ్రాయిల్, వెంకటేశ్వర్లు, ఎం. తిరుపతయ్య ,తెలుగు యువత నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రఘురామయ్య, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఆలూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిర్దిష్ట గడువులోపు ఫిర్యాదులు పరిష్కరించండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, గడువులోపు సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ హరిత సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ముందుగా 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమం ద్వారా ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు ప్రజల సమస్యలను ఫోన్ ద్వారా తెలుసుకుని సంబంధిత అధికారులకు కమిషనర్ సూచనలు జారీచేశారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలను స్వీకరించి గడువులోపు పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ విభాగం ఉన్నతాధికారి తమకు సంభందించిన ఫైళ్ల పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడువులోపు సమస్యలు పరిష్కారం కావాలని కమిషనర్ స్పష్టం చేసారు. స్పందన వేదికలో 'డయల్ యువర్ కమిషనర్' ద్వారా 14, కార్యాలయం వేదికగా 20 విజ్ఞప్తులను అందుకున్నామని, గడువులోపు పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. స్పందన వేదికలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కామాక్షి తాయికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: కార్తీకమాసం సోమవారం సందర్భంగా శ్రీస్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సహస్రనామార్చన పూజలు అధిక సంఖ్యలో నిర్వహించారు. రెండవ సోమవారం సందర్భంగా గో పూజ, గణపతి పూజ, పున్యాహ వాచనం, కలశ స్థాపన, లక్ష్మి గణపతి హెూమం, మృత్యుంజయ సహిత మహా రుద్ర హెూమం, నవగ్రహ హెూమం, పూర్ణహృతి కార్యక్రమాలు ఆలయ అర్చకులు, వేదపండితులు ఘనంగా నిర్వహించారు. తదుపరి భక్తులకు రక్షా ధారణ, హెూమ రక్ష, కలశ జలం, ప్రసాదం భక్తులందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. బెంగళూర్ వాస్తవ్యులు సూరపనేని శుభకర్ సతీమణి హేమమాలిని ఉభయకర్తలుగా వ్యవహరించారు. హెూమం అనంతరం భక్తులు కొబ్బరికాయలు, ఫలాలు, హెూమ సామగ్రి సమర్పించారు. ఈ కార్యక్ర మంలో దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వ హణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు టీ నందకుమార్, ఏం శివకుమార్, తిరుమూరు సుప్రజ, గుంటూరు కామేశ్వరి పాల్గొన్నారు. గాయత్రమ్మ, భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

వందశాతం అక్షరాస్యతే లక్ష్యంగా అక్షర చైతన్యం-2 : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో నూరు శాతం అక్షరాస్యతే లక్ష్యంగా అక్షర చైతన్యం-2 కార్యక్రమాన్ని విజ యవంతంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలో జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ జిల్లాలో గతంలో నిర్వహించిన అక్షర చైతన్యం-1 కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిం దని, ఇదే స్ఫూర్తితో అక్షర చైతన్యం-2 కార్యక్రమాన్ని విజయ వంతంగా చేపట్టినట్లు చెప్పా రు. గ్రామ, వార్డు సచి వాలయాల పరిధిలో సిబ్బం ది, వాలంటీర్లు నిరక్ష రాస్యులను గుర్తించి వారికి అక్షరజ్ఞానం కల్పిస్తారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 55 వేల మంది నిరక్షరాస్యులను గుర్తించామని, వీరందరికీ రెండు పుస్తకాలు అందించి 3 నెలల పాటు సాయంత్రం వేళల్లో స్థానికంగా ఏర్పాటు చేసిన అక్షర కేంద్రాల్లో అక్షర బోధన చేయనున్నట్లు చెప్పా రు. ఏపీ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అంది స్తామన్నారు. వచ్చే జనవరి 26 లోగా నిరక్షరా స్యులను అక్షరాస్యు లుగా మార్చి 100 శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం విజయ వంతం చేసేందుకు సహక రించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

భవిత కేంద్రాన్ని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం లోని భవిత కేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ విద్యాదరి సోమవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆమె భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల వికలాంగ పిల్లలకు ఏ విధంగా విద్యను బోధిస్తున్నారు? ప్రతి వారం ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నారా, లేదా? తదితర అంశాలపై అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణినీ అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రానికి సంబంధించిన అన్ని రికార్డులనూ పరిశీలించారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల వికలాంగ పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలూ అందించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు ఆమెను మరుగుదొడ్ల సౌకర్యం లేదు అని అడిగారు.అంతేకాకుండా స్పీచ్ తెరపిస్ట్ ను ఏర్పాటు చెయ్యాలని అసిస్టెంట్ కలెక్టర్ నీ సిబ్బంది కోరడం జరిగింది.దీనిపై ఆమె స్పందిస్తూ సంభందిత అధికారులకు సమాచారం అదించి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.వీరి వెంట ఐ కోఆర్డినేటర్ ధనమ్మ, మండల విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రావెల్ సమస్య పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర- కందుకూరు: గ్రావెల్ సమస్య ను పరిష్కరిం చాలని కోరు తూ కందుకూరు సబ్ కలెక్టర్ శోభికకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి దారులు మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో గృహ నిర్మాణాలకు, బర్రెల గ్రౌండ్ అభివృద్ధికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రావెల్ సమస్య విపరీ తంగా ఉందని ఆమె దృష్టికి తీసుకొని వెళ్ళినట్లు వివరించారు. గ్రావెల్ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలంలో గృహాల సముదాయంలో వర్షపు నీరు నిలవకుండా ఉండేందుకు గ్రావెల్ ద్వారా మెరక ఏర్పాటు చేసు కునేందుకు గ్రావెల్ అందుబాటు లేక పోవడంతో తీవ్ర అసహనానికి గురవుతున్నామని చెప్పారు. పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రావెల్ సమస్య తలెత్తడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని వివరించారు. కావున ఉన్నతాధికారులు స్పందించి గ్రావెల్ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయటంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజాస్వామ్య నాలుగో స్థంభంగా అభివృద్ధి కార్య క్రమాల అనుసంధాన కర్తలుగా పాత్రికేయులు భాగ స్వాములు కావాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి వ్యవహారాల మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పత్రికా సమాచార కార్యాలయం వారు, నెల్లూరులో నిర్వహించిన వార్తాలాప్ (పాత్రికేయుల వర్క్ షాప్) కార్యక్ర మానికి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి వ్యవహారాల మంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం కోసమే అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రజలకు మేలు చేసే ఉద్దేశమే అందులో ఉంటుందని, క్షేత్ర స్థాయిలో చిన్నపాటి సమస్యలు ఎదురైనా పాత్రికేయుల చొరవతో వాటిని సరిదిద్దవచ్చని అభిప్రాయపడ్డారు. పాత్రికేయులు, పోలీసులు, రాజకీయ నాయకులకు పండుగలు, సెలవులు ఉండవని, సమాజం కోసం ఎవరి స్థాయిలో వారు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తూ ఉంటారన్న ఆయన, ఈ క్రమంలో పాత్రికేయుల పాత్ర మరింత కీలకమైందని తెలిపారు. వైద్యులు ఆరోగ్య సంరక్షణ, ఉపాధ్యాయులు విద్యాబోధన ఇలా ఒక్కొక్కరు తమ తమ బాధ్యతలు నిర్వహిస్తున్నా పాత్రికేయులు మాత్రం సమా జాన్ని జాగృతం చేయటంతో పాటు, ప్రజలు - ప్రభుత్వం మధ్య వారధిగా విలక్షణమైన బాధ్యతను నెత్తిన వేసుకుని పని చేస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాల గురించి పాత్రికేయులకు తెలియజేసే సంకల్పంతో వార్తాలాప్ కార్యక్రమాన్ని నిర్వహించిన సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పత్రికా సమాచార కార్యాలయాన్ని అభినందించిన ఆయన, ప్రభుత్వ పథకాలు ఏమున్నాయి? వాటి ద్వారా ప్రజలు ఎలా లబ్ధి పొందాలి, ఏయే డాక్యుమెంట్లు అవసరం, ఎవరు అర్హులు, లబ్ధి పొందలేని వారికి ఇతర పథకాలు ఉన్నాయా లాంటి విషయాలను తెలిపేందుకు పాత్రికేయులు చొరవ తీసుకోవాలని సూచించారు. విమర్శించడం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమన్న ఆయన, తెలుసుకుని విమర్శించాలని, మంచి కార్యక్రమాలను అభినందించాలని సూచించారు. స్వచ్ఛభారత్ విజయంలో ప్రజలు, పాత్రికేయులు పోషించిన పాత్రను ఈ సందర్భంగా ప్రస్తావించిన కేంద్ర మంత్రి, అందరూ కలిసి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రచురిస్తున్న పక్షపత్రిక న్యూ ఇండియా సమాచార్ గురించి కిషన్ రెడ్డి ప్రస్తావించారు. రాజకీయాలకు తావు లేకుండా కేంద్ర ప్రభు త్వ పథకాల వివరాలన్నింటినీ ఈ పత్రిక తెలుపుతుందని, ఇందులో సమాచారం తెలుసుకోవచ్చని, విమర్శించడానికి కూడా ఈ పుస్తకం పనికొస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విలేకర్లు మరింత జాగ్రత్తమై ఉండాలని, అక్కడి ప్రజలకు ప్రభుత్వ పథకాల వివరాల గురించి తెలిపి అండగా నిలబడాలని, ఇది పాత్రికేయులే గాక, ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, స్వచ్ఛభారత్, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, మిషన్ ఇంద్రధనుష్, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన్, సాయిల్ హెల్త్ కార్డ్, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన వంటి పథకాల గురించి ప్రస్తావించిన ఆయన, రాజకీయాలు, పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు అందేందుకు ప్రతి ఒక్కరి చొరవ అవసరమని పేర్కొన్నారు. అభివృద్ధిని ప్రోత్సహించే పాత్రికేయానికి పెద్ద పీట వేయాలన్నారు. శిక్షణా ఐఎఎస్ అధికారి కుమారి విద్యాధరి మాట్లా డుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి పత్రికలు ఒక వారధిగా పనిచేస్తాయన్నారు. నేడు సమాజంలో మీడియా రంగంలో ముఖ్యంగా సోషల్ మీడియాలో అసత్య వార్తలతో కూడిన సమాచారం శరవేగంతో ప్రసారం అవుతోందని వాటి పట్ల జాగ్రత్తగా వుండాలన్నారు. వార్తను వార్తగానే ప్రచురించాలి లేదా ప్రసారం చేయాలి గాని, తన అభిప్రాయాన్ని తెలపకూడదన్నారు. భారత ప్రభుత్వ సమాచా ర ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరులో పత్రికా సమాచార కార్యాలయం నిర్వహిస్తున్న ఈ వర్క్ షాప్‌ను జిల్లా పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు పథకాలు, సంక్షేమ కార్యక్రమాల వివరాలను పాత్రికేయులకు అవగాహన కల్పిస్తూ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు వాకాటి నారాయణ రెడ్డి, ఆర్‌డిఓ మాలోల, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కనక దుర్గా భవానీ, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం. వేంకటేశ్వర ప్రసాద్, పిఐ బి అధికారులు అలెగిరి, ఎం.వి రాజు, శ్రీరామ్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ సహా జిల్లాకు చెందిన పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

నరసింహస్వామి కొండలో కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జగనన్న పచ్చ తోరణంలో భాగంగా సోమవారం నెల్లూరు జిల్లా రూరల్ మండలం నరసింహకొండలో వేంచేసి యున్న వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఉద్యానవనంలో దేవస్థానం , ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ అధికారులు ఆధ్వర్యం లో కలెక్టర్ చక్రధర్ బాబు పలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క అయినా నాటాలని సూచించారు. అనంతరం వారు స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, వేద పండితులు వారికి స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ సహాయక కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, కార్యనిర్వ హణాధికారి వి. గిరికృష్ణ , దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ చైతన్య , అటవీ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు అల్లూరు దినేష్ కుమార్, నెట్టం రఘు రామయ్య, పామూరు మల్లికార్జున రెడ్డి, రాపూరు అంజయ్య, మడపాకుల జయమ్మ, సుంకర మస్తానమ్మ, వినుకోటి ప్రసన్న లక్ష్మి , ఇండ్ల లక్ష్మమ్మ, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా కొండ్లపూడి

విశాలాంధ్ర-రాపూరు: టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా రాపూరు మం డల టిడిపి నాయకులు కొండ్ల పోడి రాఘవరెడ్డి ని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకెష్ బాబు , పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు వారి ఆదేశాల మేరకు నియమించారు.

కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): కేంద్ర పర్యాటక శాఖా మంత్రి కిషన్ రెడ్డి జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు నెల్లూరు కు చేరుకున్నారు. సోమవారం ఉదయం స్థాని క ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో బస చేశారు. కేంద్ర మంత్రి రాకను పురస్క రించుకుని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర వ్యాప్తంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు.

అత్యవసర విభాగంను ప్రారంభించిన కేంద్రమంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నెల్లూరు నగరంలోని జయభారత్ హాస్పిటల్‌లో భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 లక్షల రూపాయల వ్యయంతో ఆధునీకరించిన అత్య వసర విభాగాన్ని ప్రారంభిం చారు. అంతకు ముందు కేంద్ర మంత్రి వెంకటేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి, భరతమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. నెల్లూరు నగరంలోని మూలాపేటకు చెందిన గీత వైభవం ట్రస్ట్ నిర్వాహకులు నజీర్ బాష ఆధ్వర్యంలో బాల బాలికలు భగవద్గీత శ్లోకాలను ఆలపించారు. ఈ సందర్భంగా వారు భగవద్గీతను పాఠ్యాంశంగా చేర్చాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జయభారత్ ఆసుపత్రి చైర్మన్ సీతారామిరెడ్డి, భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మోహన్లాల్ జైన్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రమేష్ నాథ్ పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి: తహశీల్దారు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు కోరిన కోర్కెలు తీరి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని తహశీల్దార్ సుందరమ్మ అన్నారు. సోమవారం మండలంలోని వలేటివారిపాలెం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామిని కార్తీక సోమవారం సందర్భంగా తహశీల్దార్ సుందరమ్మ స్వామి ని దర్శించు కున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి చంద్రకాంత్ చర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కల్పించిన వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుందరమ్మ మాట్లాడుతూ స్వామి వారి కృప ప్రజలపై ఉండాలని పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఆలయ అధికారులు దేవస్థానం ను సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఇ.నర్సయ్య, మండలసర్వేయర్ శ్రీలక్ష్మి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ యోగానంద్, వీఆర్ఓలు పాల్గొన్నారు. కార్తీక సోమవారం రోజున దేవస్థానం ఆవరణలో దాతలు ఏర్పాటు చేసిన భారీ అన్నదానం కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలనుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు.

జగనన్న ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్ల పూర్తి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పటి ప్రతి పక్షంలో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని రాజన్న రాజ్యం తేవాలనే సంకల్పం తో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా జననేత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కి జేజేలు పలుకుతూ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ బడేవారి పాలెం వైసీపీ నాయకులు ఇంటూరి హరిబాబు సోమవారం మాట్లాడుతూ 3648 కిలోమీటర్లు 2516 గ్రామాలు, 341 రోజులు, 124 బహిరంగ సభలు, 134 నియోజకవర్గాలు, 55 ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి న ఒకే ఒక్కడు విజయ సంకల్ప ధీరుడు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పాద యాత్రలో ప్రజలతో మమేకమై, ప్రజల కష్టాలు కళ్లారా చూసి, ప్రజా అవసరాలు మేనిఫెస్టోగా మలచి, ఇచ్చిన ప్రతి హామీని అధికారం లోకి వచ్చిన వెంటనే అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు.కరోనా కష్ట కాలం లో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన వెనకడుగు వేయకుండా అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల మనసుల్ని గెలుచుకొని ప్రతి పేదవారి గుండెల్లో చిరస్థాయి గా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు.

నూర్ బాషా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: పదవ తరగతి ఇంటర్ లలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా నూర్ బాషా సంఘం తరపున ప్రతిభా పురస్కారాల అందించ నున్నట్లు ఆ సంఘం నాయకులు, ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఖాజామీయా తెలిపారు. 2021-22 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 500 పైన ఇంటర్లో 900 పైన మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పురస్కారాలు అందించ నున్నట్లు తెలిపారు. డిసెంబరులో జరగనున్న జిల్లా స్థాయి సమావేశంలో ఈ పురస్కారాలు అందజేస్తామని తెలిపారు. అర్హత సాధించిన నూర్ భాషా కులం నాకు చెందిన విద్యార్థినే విద్యార్థులు సమావేశంలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 9985 89 3949 సంప్రదించవచ్చన్నారు.

శివాలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడు లోని శ్రీ నీలకంటేశ్వర స్వామి వారి దేవస్థానానికి కార్తీక మాసం ప్రత్యేకించి సోమవారం కావడంతో భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది గా భక్తులు తరలివచ్చారు.

సచివాలయ భవనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర- కొడవలూరు: మండల పరిధిలోని గౌతమి నగర్ గ్రామపంచాయతీ సచివాలయ కార్యాలయ భవనాన్ని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ 16వ తేదీన శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ భవనాల నిర్మాణానికి అధికప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. సచివాలయ భవన నిర్మాణాన్ని నాణ్యతగా నిర్మించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సర్పంచ్ నాగిరెడ్డి సునీల్ కుమార్, సెక్రటరీ షబ్బీర్ పాల్గొన్నారు.

కిక్కిరిస్తున్న బ్యాంకులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మత్స్య కార్యతర ప్యాకేజీ లబ్ధిదారుల అకౌంట్‌కు జమ కావడంతో సోమవారం బ్యాంకులన్నీ లబ్ధిదారులతో కిటకిట లాడాయి. రాష్ట్ర వ్యవసాయ , మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గత ఎన్నికల ముందు 16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మత్స్య కార్యేతర ప్యాకేజీని తాము అధికారంలోకి వస్తే మంజూరు చేసి పంపిణీ చేస్తామని గత ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. అందులో భాగంగానే గత నెల 27వ తేదీన ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ మూడవ యూనిట్ ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆయా లబ్ధిదారుల ఖాతాలకు ప్యాకేజీ మొత్తాన్ని జమ చేశారు. అయితే అధిక మందికి అదే రోజు వారి అకౌంట్లో జమ కాక పోవడంతో కొందరి ఆధార్లు, బ్యాంకుల ఐఎఫ్సి కోడ్లు తప్పిదాల వల్ల అధిక మంది లబ్ధిదారుల అకౌంట్లకు నగదు జమ కాలేదు. వాటన్నింటిని సరిచేసిన అధికారులు శనివారం సాయంత్రం లబ్ధిదారులు ఖాతాలకు నగదు జమ చేయడం జరిగింది. దీంతో ముత్తుకూరు మండల కేంద్రంలోని అన్ని బ్యాంకుల తో పాటు, ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం తో పాటుగా తమకు ప్యాకేజీ పడిందా? లేదా? పడితే నగదు తీసుకుని కొనేందుకు లబ్ధిదారులు బారులు తీరారు.

రాజేశ్వరికి డాక్టరేట్

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం రాపూరు మేజర్ పంచాయితీ లోని రామిరెడ్డి పల్లి గ్రామ నివాసి అయిన టంకం రాజేశ్వరికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చెసింది.శ్రీ వేంకటే శ్రీవారి విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో ఏ స్టడీ అన్ బయోలాజీ పొటెన్షియన్ హైటిరోసైకిల్స్ అనే అంశం పై అచార్య వేంకటాపురం. పద్మా వతి పర్యవేక్షణలో సిద్ధాంతం గ్రంథాన్ని సమర్పించినందుకు టంకం రాజేశ్వరికి యూనివర్సి టీ డాక్టరేట్ ప్రదానం చేసింది. సిద్ధాంత గ్రంథంలో యాంటీబ్యా క్టీరియ, యాంటీ ఫం గల్ యాక్టివిటీ గురించి చర్చించారు. టంకం రాజేశ్వరి అనేక పరిశోధనా పత్రాలను జాతీయ, అంతర్ జాతీయ పత్రికల్లో ప్రచురించడమే కాకుండా సదస్సుల్లో పాల్గొన్నారు. డాక్టరేట్ అందు కోవడం పట్ల భర్త మట్టెం మునిప్రసా ద్,వారి కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర- ఉలవపాడు: కరేడు పంచాయితీ చెందిన పొర్లు గట్ట సంఘంలోని పొట్లూరు జాలయ్య అనే రైతు కూలీ నివాసముండే పూరీలు పూర్తిగా దగ్ధమైంది స్థానికుల కథనం ప్రకారం.. రైతు కూలీగా ఉండే పోట్లూరి జాలయ్య రోజు లాగా కూలి పనికి వెళ్లడంతో సుమారు ఒంటిగంట నుంచి రెండు గంటల మధ్యలో ఇంట్లో భారీగా మండల రావడం తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో సుమారు 50 వేల రూపాయలు పైన ఆస్తి నష్టం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. అయితే ఘటన జరిగిన తర్వాత స్థానిక వాలంటీర్ వచ్చి అధికారులు సమాచారం ఇవ్వడంతో ఘటనకు గల కారణాలను పరిశీలిస్తున్నారు.

ముస్లిం, క్రైస్తవులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: దళిత ముస్లిం, క్రైస్తవులకు రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా తొలగించిన ఎస్సీ హోదాను తిరిగి కల్పించాలని, మత సామరస్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకమైన రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని నెల్లూరు ప్రెస్ క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో కోరారు. బిసి, ఓబీసీ కులాలవారీ జన సేకరణ చేయా లని జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు కల్పిం చాలని రజిక, వడ్డెర కులాలకు, సంచార జాతులకు ఎస్టీ హోదా కల్పిం చాలని, మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాష్ట్ర అసెంబ్లీల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని నూరుబాషా సంఘం జాతీయ నాయకులూ షేక్ సత్తార్ డిమాండ్ చేశారు. ఈ ఈ సమావేశంలో నూరుబాషా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా, బాబర్ జాన్, జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ ప్రధాన కార్యదర్శి మీరాసాహెబ్ , జిల్లా గౌరవ అధ్యక్షులు మహబూబ్ బాషా, యూత్ ప్రధాన కార్యదర్శి జహీర్, మహిళా అదుజాక్షురాలు షకీరా, మీడియా ప్రతినిధి షానవాజ్ పాల్గొన్నారు.

తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఎమ్మెల్యే అండ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇందుకూరుపేట మండలం, మొత్తలు గ్రామానికి చెందిన ఆవుల భవాని, ఆవుల అఖిల తండ్రి చని పోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయం తెలుసుకొని తన నలపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవాని 25 వేలు, అఖిల 25 వేలు నిడు ముసలి సొసైటీ బ్యాంకులో 18 సంవత్సరం వచ్చే వరకు రూ.50 వేలు ఫిక్స్ డిపాజిట్ చేయించి ఆ పత్రాలను పిల్లల తల్లికి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అందించారు.

డిఈ సుధాకర్ కు కార్పొరేషన్ నివాళి

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ గా విధులు నిర్వహి స్తున్న డిఇ సుధాకర్ అనా రోగ్యంతో మృతి చెందారు. డేవిడ్ సుధాకర్ కు కమిషనర్ హరిత, సిబ్బంది నివాళులు అర్పించారు. కార్పొరేషన్ కార్యా లయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నగర పాలక సంస్థకు డి.ఈ హోదాలో డేవిడ్ సుధాకర్ అందించిన సేవలను గుర్తు చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కెపిసి కళాశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం లోని స్టోన్ హౌస్ పేట కే.ఏ.సి. కాలేజీలో రూ. 1.24 కోట్లతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ శంకుస్థాపన చేసి, నాడు-నేడు పథకం కింద ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి స్కూల్స్, కాలేజీలు, హాస్పిటల్స్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తూ అభివృద్ధి చేస్తున్నారు. ముందుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు మొగళ్ళపల్లి కామాక్షీదేవి, కిన్నెర మాల్యాద్రి, కిన్నెర ప్రేమ్ కుమార్, కే.ఏ.సి. కాలేజీ ప్రధానోపా ధ్యాయులు, సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ అగ్రహారం సర్పంచ్ గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర- జలదంకి: మండలంలోని లింగరాజు అగ్రహారం పంచాయతీ సర్పంచ్ పరుశు శంకరయ్య ఆదివారం రాత్రి గుండె పోటుతో మరణించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, పలువురు నాయకులు శంకరయ్య పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. శంకరయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

శివాలయంలో రుద్రాభిషేకం

విశాలాంధ్ర- అనుమసముద్రం పేట: కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా ఏఎస్ పేట మండలం చిరమన గ్రామ లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి దేవి సమేత చంద్ర మౌళీశ్వర స్వామి వారి శివాలయం లో కార్తీకమాసం పౌర్ణమి వేడుకలు సోమవారం ఆలయ నిర్వాహకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి వారి సోదరులు, ఉభయ దాతలు ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం తెల్లవారుజాము నుంచి చంద్రమౌళీశ్వర స్వామికి పలువురు ఉభయదాతలు రుద్రాభిషేకం నిర్వహించారు. మొదట గణపతి పూజతో ఆలయ ప్రధాన పూజారి కందుర్తి సురేష్ స్వామి పూజలు ప్రారంభించినారు. సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజ నిర్వహించారు. అనంతరం ఆలయం చుట్టూ పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఉభయ దాతలు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీక్షాపరులకు అయ్యప్ప స్వాములకు ఉభయదాత కర్నాటి మధుసూదన్ రెడ్డి బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు పనతుల శ్రీనివాసులు స్వామి, ఫణేంద్ర స్వామి ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, దక్షిణామూర్తి స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజుపోలు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్‌లో క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: క్యాన్సర్ అవేర్నెస్ డే సందర్భంగా సోమవారం రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్‌లో క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. 200 ఎన్ఓఎస్ ఈ కార్యక్రమంకు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి రోజు రోజుకూ ఎక్కువగా ప్రబలు తున్నందు వల్ల ప్రపంచంలోనే ప్రస్తుతం 10 మిలియన్ల మందికి పైగా మరణిస్తునందున, ముమ్ముందు ఇంకా ఎక్కువ అవుతుందని అంచనా ఉన్నందున ఈ క్యాన్సర్ కు కారణాలు, నివారణ, జాగ్రత్తలు, తదితరాలు ప్రజలలో అవగాహన కలిగించేందుకు ఈ రోజును ఎన్నుకున్నారన్నారు. నవంబర్ 7న నేషనల్ క్యాన్సర్ అవేర్నెస్ డే గా 2014 లో మన హెల్త్ మినిస్టర్ అయినా హర్షవర్ధన్ ప్రకటించారన్నారు. ఈ రోజును సైంటిస్ట్ నోబెల్ ప్రైజ్ గ్రహీత మేడం క్యూరీ జన్మదిన సందర్భంగా ఎన్నుకున్నారు. అన్ని చెప్పారు. క్యాన్సర్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.లక్ష్మి మాట్లాడుతూ మనం తినే ఆహారం, పీల్చే గాలి, తాగే నీరు కలుషితం కావడం వల్ల ఈ వ్యాధిని ఎక్కువగా చూస్తున్నామన్నారు. ప్రజలు జంక్ ఫుడ్ మాని ఇంట్లో చేసిన మంచి ఆహారం తినడం, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినడం, నిత్యం వ్యాయామం చేయడం ప్లాస్టిక్ వస్తువుల వాడకం మానడం, పొగాకు మానడం మంచిదన్నారు. తొమ్మిది సంవత్సరాలు పైబడిన ఆడపిల్లలకు, మగ పిల్లలకు హెచ్‌పివి వ్యాక్సిన్, హెపటైటిస్ బి (హెచ్‌బిఎస్ ఎజి) వ్యాక్సిన్ వేయించాలన్నారు. వివాహిత స్త్రీలు పిఏపి టెస్ట్ , పొట్టకు, రొమ్ముకు స్కాన్ లు , నెలకు ఒకసారి ఎవరి రొమ్మును వారు పరీక్షించుకోవడం , 40 సంవత్సరాల తరువాత ఎక్స్‌రే తీయించుకోవడం వల్ల చాలా వరకు స్త్రీలలో క్యాన్సర్‌ను అరికట్టవచ్చన్నారు. పురుషులు 40 సంవత్సరాలు దాటిన తర్వాత పొట్టకు స్కాన్, టెస్ట్ ను చేసుకోవాలన్నారు. ఈ జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్‌ను నివారించవచ్చాన్నారు. లేదా మొదటి దశలోనే కనుగొంటే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంకు దాక్టర్లు గీతా ఉషశ్రీ, రమేష్‌బాబు, లోకేశ్వరి, తేజేశ్వర్, కార్యక్రమానికి పాల్గొని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ -అడ్మిన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్యాకేజీ రూ.25 ఇవ్వాల్సిందే: సీపీఐ

విశాలాంధ్ర-ముత్తుకూరు: మనల్ని ప్రతి లబ్ధిదారులకు మత్స్య కార్యతర ప్యాకేజీని 25 వేల రూపాయలు వంతన పంపిణీ చేయాలని సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ మనోహర్ బాబుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులైన ఏడు పంచాయతీల వారికి సుమారు 3,000 మందికి 14,350 చొప్పున పంపిణీ చేశారని, అయితే ఎన్నికల కోడ్ రావడంతో అప్పట్లో కొందరికి చెక్కులు రాసి మరి ఇవ్వలేదని అలాంటి వారికి గతంలో 14,350 చెల్లించినట్లు అధికారులు చెబుతున్నారని మిగిలిన 10,650 రూపాయలు మాత్రమే వారి ఖాతాలకు జమ చేశారన్నారు. తమకు గతంలో 14 వేల 350 రూపాయలు ఇవ్వలేదని తమకు 25 వేల రూపాయలు ఇవ్వాలని అనేకమంది ఎస్సీ ఎస్టీలు ఆందోళన చెందుతున్నారని అధికారులు పరిశీలించి పేదలైన వారందరికీ పూర్తి స్థాయిలో 25 వేల రూపాయలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని సిబిఐ నాయకులు డిమాండ్ చేశారు. తహశీల్దార్ తొలుత పదివేల 650 రూపాయలు ఇస్తున్నామని గతంలో 14, 350 రూపాయలు రానివారు తమ బ్యాంకు లావాదేవీల జిరాక్స్ కాపీని, ఆధార్, 2019 నాటి రేషన్ కార్డును జిరాక్స్ తీసి తమకు ఇచ్చినట్లయితే వాటిని పరిశీలించి పూర్తి స్థాయిలో వారికి ప్యాకేజీ వచ్చేలా చర్యలు చేపడతా మని ఇప్పటికే మంత్రి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రతి ఒక్కరికి ప్యాకేజీ ఇచ్చే బాధ్యత తనదని తమతో చెప్పారని తహశీల్దారు చెప్పారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ సీపీఐ కన్వీనర్ కుమారి నందయ్య, పార్టీ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, ఏఐటీయుసి మండల కార్యదర్శి బూదూరు కృష్ణమోహన్, పంటపాలెం శాఖ కార్యదర్శి వెంకట రమణయ్య, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాకి వెంకట శేషయ్య పాల్గొన్నారు.